

ఓం నమోభగవతే శ్రీరమణాయ

# రమణ భాస్కర



సంపుటి : 6 సంచిక : 14 పుష్పం : 42-44 05-07-2001

**RAMANA BHASKARA**

**TELUGU SPIRITUAL FORTNIGHT MAGAZINE**

PAGES : 20

**VOL : 6** **ISSUE : 14**

EDITOR
**P.S. RAMA RAJU**

EDITING
**P.H.V. SATYAVATHI**
(HYMA)

**SUBSCRIPTION**
Yearly : **Rs. 140/-**
Each Copy : **Rs. 10/-**

**ADDRESS**
**RAMANA BHASKARA**
SRI RAMANAKSHETRAM
**JINNURU - 534 265**
W.G.Dt., A.P.

**PUBLISHER**
P.S. RAMARAJU
LAKSHMI MODERN RICE MILL
**ULLAMPARRU - PALAKOL**
☎ 08814 - 24589, 24689

**PRINTER**
SHRIRAM GRAPHICS
BANK STREET - **PALAKOL**
☎ 08814 - 22438, 24278

## ఆధ్యాత్మిక హృదయమే గురువు - మనస్సు దానిలో స్థితి పొందటమే గురుపూజ

దేహాత్మబుద్ధి ఉన్నవారికి శరీరము ఉన్నట్లు తెలుస్తూనే ఉంటుంది. శరీరస్పృహ శరీరం అంతా వ్యాపించి ఉన్నప్పటికీ, శరీరం అంతా మనంకాదు. ఏవో కారణాలవల్ల మన అంగాలు, ఇంద్రియాలు లేనప్పటికి, మనం ఉన్నట్టు మనకు తెలుస్తూనే ఉంటుంది. అందుచేత 'నేను ఉన్నాను' అనే చైతన్యానికి, మనలోనే ఒక కేంద్రం తప్పక ఉండాలి. దేహబుద్ధి కలవాడు 'నేను' అన్నాడంటే, 'నేను దేహమును' అని, అతని ఉద్దేశము, 'నేను దేహమును' అనే తలంపు, ఎక్కడపుట్టి, దేనిలోలయ మౌతుందో అదే ఆత్మస్థానమైన ఆధ్యాత్మిక హృదయము. తలంపు హృదయమునుండి పుట్టి, దానిలో లయిస్తుంది కనుక, హృదయము తలంపుకు ఒక విషయముకాదు (Spiritual heart is not an object for thought to see). అది మనకు కేంద్రమా, కాదా అనే అనుమానం ఎప్పడు వస్తుందంటే, మనం భౌతికమైనదానితో (Physical) స్థూలమైన దానితో (Tangible) తాదాత్మ్యం పొందినప్పడు.

ఈ సంచికలో.............

**సద్గురు శ్రీ నాన్నగారి అనుగ్రహ భాషణములు**

29-03-2001 రాజోలు .......... 3
17-06-2001 భగ్గేశ్వరం .......... 9
24-06-2001 జిన్నూరు .......... 15

ఈ కేంద్రంలేని చోటులేదు. కాని దేహాత్మబుద్ధి కలవారికి, సాపేక్షజ్ఞానంలో (Relative Knowledge) కూరుకుపోయిన వారికి అర్థమవటం కోసం, శరీరంలో ఈ కేంద్రం వెలుగొందే చోటు, ఛాతి కుడిభాగాన (Right side of Chest) ఉన్నదని సూచించవలసివస్తున్నది. ధ్యానవాహిని ఈ కేంద్రంలోనే జరుగుతుంది. ప్రపంచము, శరీరము దీనిలోనే స్థితిపొంది ఉంటాయి. దేహబుద్ధి ఎక్కువగా ఉన్నవారికి ఆధ్యాత్మిక హృదయం ఒక సిద్ధాంతంలా అనిపిస్తుంది.

ఆధ్యాత్మిక హృదయము ఓజస్సుకు (Pure energy) స్థానము, జీవశక్తి (Life Current) దీని నుండే బయలుదేరుతుంది. సర్వము దానినుండే ఉద్భవించి, దానిలోనే లయిస్తాయి. అన్నిటికి ఆధారము (Support) అదే గనుక దానిని హృదయము (ఉల్లము) అంటారు. ఇది తలంపు ఏదియు లేక తలంపులకు మూలమైన సద్వస్తువు, ఆధ్యాత్మిక హృదయము. శరీరము ఉన్నప్పుడు, శరీరము లేనప్పుడుకూడా స్ఫురణగా, స్పందన రూపంలో ఎల్లప్పుడూ పనిచేస్తూ ఉంటుంది. ఆధ్యాత్మిక హృదయము శరీరములో ఒకభాగంకాదు. శరీరము మరణించినప్పటికి 'నేను ఉన్నాను' అనే స్ఫురణకు తెంపు (Break) ఉండదు. ఇది సున్నితమైన మనస్సు (Sensitive Mind) కలవారికి మాత్రమే తెలుస్తుంది.

ఆధ్యాత్మిక హృదయము సహజంగా ఎలా ఉండాలో అలా ఉంటుంది. దాని గురించి తప్పడు అభిప్రాయాలు (False Notions) ఏర్పరుచుకొనే కొద్దీ, దాని దర్శనం మనకు దూరమవుతుంది. అందుచేత ఆధ్యాత్మిక హృదయం గురించి తలంచుట మానివేసి, దానిలో స్థితి పొందుటకు ప్రయత్నించాలి. దేహంతో తాదాత్మ్యంవల్ల, ఆధ్యాత్మిక హృదయంమీద మనం పట్టు (దృష్టి) కోల్పోయాం. ఉపాధి చలనములను మనమీద ఆరోపించుకున్న మూలాన మనకు ఈ దుర్గతి పట్టినది.

అందుచేత అన్నిటికీ మూలమైన స్వయంజ్యోతి స్వరూపమగు ఆధ్యాత్మిక హృదయమే మన గురువు. మనస్సు దానిలో స్థితి పొందటమే నిజమైన భక్తి, జ్ఞానం, యోగం. ఇదే భావశూన్య సద్భావ సుస్థితి. మనస్సు ఆధ్యాత్మిక హృదయంలో స్థితి పొందినప్పుడు నిజమైన గురుపూజ ప్రతీక్షణం జరుగుతూ ఉంటుంది.

- Dr. P.V.S. సూర్యనారాయణ రాజు